ఆదివారం

ప్రజాశక్తి

మార్చి 10, 2002



అర్బన్ ' స్వాహా ' కార బ్యాంకులు



మిరియాల రామకృష్ణ

నా నా గాథలు ప్రారంభం

హ్యాపీ బర్త్‌డే

(10-3-2002 నుండి 16-3-2002 వరకు)

పేరు : సూరు సందీప్
వయస్సు : 3 సం॥, పుట్టిన తేది : 10-3-1999
తల్లిదండ్రులు : విజయలక్ష్మి, సత్యనారాయణ
చిరునామా: అరసవిల్లి (పో), శ్రీకాకుళం జిల్లా

పేరు : సాయిప్రీతి
వయస్సు : 1 సం॥, పుట్టిన తేది : 10-3-2001
తల్లిదండ్రులు : నిర్మల, రాజబాబు
చిరునామా : టి.బి.పి. కాలనీ, ఆదోని

పేరు : లింగమర్ల లావణ్య
వయస్సు : 2 సం॥, పుట్టిన తేది :10-3-2000
తల్లిదండ్రులు : శ్రీ ఉషా, హనుమంతరావు
చిరునామా : మీనవోలు (పో), ఎర్రుపాలెం (మం), ఖమ్మం జిల్లా.

పేరు : అనుముల చాణుక్యసాయి
వయస్సు : 5 సం॥, పుట్టిన తేది : 11-3-1997
తల్లిదండ్రులు : నాగమణి, ప్రసన్న గణేష్
చిరునామా : బొందలవాడ(పో), నార్పల (మం), అనంతపురం జిల్లా

పేరు : కె. పద్మ
వయస్సు : 4 సం॥, పుట్టిన తేది :14-3-1998
తల్లిదండ్రులు : శ్రీదేవి, వెంకటాచారి
చిరునామా : మౌలాలి, హైదరాబాద్.

పేరు : పి. ప్రవల్లిక
వయస్సు : 4 సం॥, పుట్టిన తేది :12-3-1998
తల్లిదండ్రులు : ప్రమీల, సుందరరావు
చిరునామా : బలిజేపల్లి, వేమూరు (మం), గుంటూరు జిల్లా

పేరు : కొత్త భానుకుమార్
వయస్సు : 2 సం॥, పుట్టిన తేది :12-3-2000
తల్లిదండ్రులు : స్వరూప, సత్తయ్య యాదవ్
చిరునామా : చిన్నకొండూరు, చౌటుప్పల్ (మం), నల్గొండ జిల్లా

పేరు : ఆకుల అరుణ
వయస్సు : 1 సం॥, పుట్టిన తేది:12-03-2001
తల్లిదండ్రులు : జ్యోతి, రవి
చిరునామా : తిరువూరు, క్రిష్ణాజిల్లా.

పేరు : పి. అనన్య
వయస్సు : 1 సం॥, పుట్టిన తేది :15-3-2001
తల్లిదండ్రులు : రాధిక, మురళీధర్
చిరునామా : కమలానగర్, ఇసిఐఎల్, హైదరాబాద్.

పేరు : మనీషారాయ్
వయస్సు : 6 సం॥, పుట్టిన తేది :15-3-1996
తల్లిదండ్రులు : శ్రీదేవి, సత్యనారాయణమూర్తి
చిరునామా : ధవళేశ్వరం, ప.గో.జిల్లా.

పేరు : జి.డి. సాయిప్రియ
వయస్సు : 1 సం॥, పుట్టిన తేది :16-3-2001
తల్లిదండ్రులు : జ్యోతి, మునిస్వామి
చిరునామా : నాగప్పవీధి, కర్నూలు.

పేరు : చొప్పరి రోజా
వయస్సు : 3 సం॥, పుట్టిన తేది :15-03-1999
తల్లిదండ్రులు : వెంకటమ్మ, మానయ్య
చిరునామా : రామయ్యగూడెం, వికారాబాద్

...తడు చదువు, ఆటలు, ఇతర వ్యాసంగాలలో ఏమేరకు చురుగ్గా వుంటాడనే విషయాలకు కాలమే జవాబివ్వాలని" డాక్టర్ స్నేహలత అంటున్నారు.

స్నేహలత మార్గదర్శకత్వం ఎంతగానో ఉపయోగపడిందని ఒక సంవత్సరం వయస్సున్న మైథిలి తల్లి పూర్ణాలీ షిప్టే చెప్పారు."మైథిలి తన వయస్సు పిల్లలకన్నా వేగంగానూ, చురుగ్గానూ వుంటుంది. వీటన్నింటినీ మించి ఆమె మార్గదర్శకత్వం వల్ల నాకు ఒత్తిడి ఏమాత్రం లేకుండా పోయిందని" పూర్ణాలీ తెలిపారు. ఆమె రెండునెలల గర్భవతిగా వుండగా డాక్టర్ స్నేహలత వద్దకు వెళ్ళారు. "నేను ఆమెతో (గర్భంలోని శిశువుతో) నా స్నేహితురాళ్ళతో మాట్లాడినట్లుగానే మాట్లాడాను. దానిని ప్రసవం వరకూ కొనసాగించాను."

డాక్టర్ స్నేహలత చేస్తున్న కృషిని ప్రోత్సహించాలని ముంబయిలోని ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్టు డాక్టర్ అనిరుధ్ మాల్‌పాణి అన్నారు. ప్రసవపూర్వమే ఒక క్రమబద్ధమైన పద్ధతిలో శిక్షణ యివ్వడాన్ని తొలుత కాలిఫోర్నియాలో ప్రారంభించారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం పుట్టిన 500మంది బిడ్డల శారీరక, మానసిక వికాసం చాలా చక్కగా వుంది. ప్రసవం తేలికగా జరగడం, త్వరగా మాట్లాడటం, శారీరక సామర్థ్యం బాగా వుండటం, తల్లిదండ్రులకు - బిడ్డకు మధ్య చక్కటి అనుబంధం వుండటం వంటివి వున్నట్లు గుర్తించారు. స్నేహలత చేస్తున్న కృషి చాలా చౌకగానూ, ఎటువంటి హానికరమైన ప్రభావాలు లేనట్టిదిగానూ వున్నదని, తల్లీబిడ్డల మధ్య అనుబంధాన్ని పెంచేదిగా వున్నదని మాల్‌పాణి తెలిపారు. "ఇలా చక్కగా ప్రేమపూర్వకంగా పెరిగే పిల్లలు తప్పనిసరిగా మంచి పౌరులుగా ఎదుగుతారనడంలో ఎలాంటి సందేహం లేదని" ఆయన అన్నారు. ఈ పద్ధతులను పాటించడం చాలా సులభమని, గర్భస్థ శిశువుకు మంచి సానుకూల పరిణామాలు కలుగుతాయని ఆయన చెప్పారు.

"తల్లిలోని ప్రతికూల ప్రవర్తన తప్పనిసరిగా పుట్టబోయే బిడ్డపై ప్రభావాన్ని చూపుతుందని పరిశోధనలు రుజువుచేశాయని" డాక్టర్ రమేష్ పోట్‌ద్గార్ తెలిపారు. ఆయన ముంబయిలో పేరున్న పిల్లల వ్యాధుల నిపుణులు. కాబట్టి తల్లిలోని సానుకూల ఆలోచనలు బిడ్డకు ఉపయోగపడతాయనడంలో ఎలాంటి సందేహంలేదు. "ఆమె (స్నేహలత) సమాజానికి మంచి సేవ చేస్తున్నారని" ఆయన అన్నారు. "ఆమె చేస్తున్నది అనుభవంపై ఆధారపడిన కృషిమాత్రమే. అది శాస్త్రీయమైనది కాదు. ఎందుకంటే శాస్త్రీయమైన పరిశోధనలకు క్లినికల్ పరీక్షలు అవసరం."

తాను చేస్తున్న కృషికి శాస్త్రీయమైన పునాది లేదని డాక్టర్ స్నేహలత కూడా అంగీకరిస్తున్నారు. "పదవీ విరమణ అనంతరం నేను ప్రాక్టీస్ చేయాలనుకోలేదు. అందువల్ల ఈ కృషిని ప్రారంభించాను" అని ఆమె చెప్పారు. ఆమె దీనిని ఉచితంగా చేస్తున్నారు. "దీనిని కేవలం నా ఆత్మ సంతృప్తికోసం, అలాగే సామాజిక బాధ్యతగా చేస్తున్నానని" ఆమె చెప్పారు. "నేటి యువత తీవ్రమైన మానసిక నైరాశ్యాన్ని, ఒత్తిడిని చవిచూస్తున్నారు. కేవలం దానిని అడ్డుకునేందుకే నేను ఈ కృషిని సాగిస్తున్నాను" అని ఆమె తెలిపారు. "ఈ పోటీ ప్రపంచంలో ఈ బిడ్డలు ఎలా నిలబడగలుగుతారో మనం ఇరవయ్యేళ్ళ అనంతరం మాత్రమే చూస్తాము. విజయానికి ఇదొక్కటే ఏకైక మార్గంకాదు. అదే సమయంలో యిలాంటి ప్రయత్నంచేయడం ఏమాత్రం తప్పుకూడా కాదు."

(ది వీక్ సౌజన్యంతో)

ఎయిడ్స్ కంటే గుండె జబ్బుల వల్లే అధిక మరణాలు

సాధారణంగా మనం ఇంతవరకు 'ఎయిడ్స్'నే అత్యంత ప్రమాదకరమైన వ్యాధిగా భావిస్తున్నాము. అయితే 'ఎయిడ్స్' కంటే కూడా హృదయ సంబంధిత వ్యాధులే ఎక్కువగా మనిషిని మరణానికి చేరువ చేస్తున్నాయని ఇటీవల నిర్వహించిన పరిశోధనలు వెల్లడి చేస్తున్నాయి.

భారతదేశంతో సహా అభివృద్ధి చెందుతున్న దేశాలలో 2010 సంవత్సరం నాటికి హృదయ సంబంధిత జబ్బులు విస్తృతమయ్యే అవకాశం ఉందని, వీటి కారణంగానే అత్యధికులు మరణించే అవకాశాలు కనిపిస్తున్నాయని సర్వేలు తెలియజేస్తున్నాయి.

తృతీయ ప్రపంచ దేశాల్లో ప్రజలు 'ఎయిడ్స్'నే ప్రాణాంతక వ్యాధిగా భావిస్తున్నారని, అయితే ఇది వాస్తవం కాదని హృదయ రక్త నాళాలకు సంబంధించిన వ్యాధి కారణంగానే గత అనేక సంవత్సరాలుగా ఎక్కువ మంది ప్రజలు మరణించారని ప్రపంచ ఆరోగ్య సంస్థ రూపొందించిన నివేదికలు తెలియజేస్తున్నాయి. భారతదేశంలో ఆరోగ్యానికి సంబంధించి ఎనిమిది సంవత్సరాల కాలంలో జి.డి.పి. 0.8% మాత్రమే కేటాయించారని ఇక్కడ వున్న ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కార్డియాక్ సైన్సెస్‌లోని ఆర్.ఎస్.ఠాగూర్ నేతృత్వంలో గల వైద్యుల బృందం తెలిపింది. భారతదేశంలో హృదయ సంబంధిత వ్యాధులు ఎక్కువగా వున్నందువల్ల ప్రతి నిమిషానికి నలుగురు భారతీయులు గుండెపోటుతో మరణిస్తున్నారని వైద్య బృందం తెలిపింది.

ఐరోపా వాసుల కంటే ఎక్కువగా భారతీయులే 40 నుండి 55 సంవత్సరాల మధ్య వయసు గల వారు హృదయ రక్తనాళాల వ్యాధితో మరణిస్తున్నట్లు సర్వేలు తెలిపాయని వైద్యులు తెలియజేశారు.

2010 సంవత్సరం నాటికి ప్రపంచ హృద్రోగులలో 60 శాతం మన భారతీయులే ఉంటారని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేలు తేల్చి చెప్పాయి.

నా వయస్సు 21 సంవత్సరాలు. మూడేళ్ళుగా నా వెంట్రుకలు తెల్లబడుతున్నాయి. ఇటీవల అధికమైంది. అలాగే వెంట్రుకలు కూడా అధికంగా రాలుతున్నాయి. 'సూపర్ వ్యాస్‌మోల్ 33' మందును సంవత్సరం నుండి వాడుతున్నాను. ఫలితం లేదు. పరిష్కారం చెప్పగలరు.

- బి.తిరుపతయ్య, హైదరాబాద్

వెంట్రుకలు తెల్లబడుట కొంతమందిలో వంశపారంపర్యంగా వస్తుంది. ఆ విధంగా వచ్చేదానికి మందులేదు. మరి కొంత మందిలో విటమిన్స్ లోపం వలన రావచ్చు. ఇటువంటి వారు కాల్షియం పాంథినేట్ రోజుకు ఒక మాత్ర ఎవియాన్400 గొట్టం రోజూ రాత్రి ఒకటి చొప్పున 6 నెలలు వాడితే ఫలితం ఉంటుంది. వెంట్రుకలు ఊడిపోవడానికి చాలా కారణాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యంగా జ్వరం రావడం, థైరాయిడ్ లోపం, రక్తంలో హిమోగ్లోబిన్ తగ్గడం, ఆహారలోపం మొదలగునవి. తగిన కారణం తెలుసుకొని వాటికి సంబంధించిన మందులు వాడితే ఫలితం ఉంటుంది.

నా వయస్సు 18 సంవత్సరాలు. రెండేళ్ళ నుండి నాలుకపై నల్లటి మచ్చలు ఏర్పడ్డాయి. ఎందుకిలా వచ్చాయి, పరిష్కారం ఏమిటి?

- ఎం.కృష్ణమూర్తి, తాళ్ళరేవు

నాలుకపై నల్లటి మచ్చలు విటమిన్ బి-12, ఐరన్ లోపం వలన రావచ్చు. మీరు ఎల్డర్‌విట్12 రోజు మార్చి రోజు ఒక ఇన్‌జక్షన్, ఫెర్సోలేట్ ఒక మాత్ర వేసుకోండి. నెలవాడితే చాలు.

డాక్టర్ కె. విజయకుమార్ రాజు

ఎం.డి, డెర్మటాలజిస్టు, ఒంగోలు

క్షణికావేశం

అంపశయ్య నవీన్

"ఎంత ఘోరం జరిగిపోయిందో చూశారా?" అంటూ వచ్చాడు మా పక్కింటి పుల్లారావు.

"ఏమైందేమిటి?" అన్నాను నేను.

మన పక్క వీధిలోని శేషగిరిరావుగారి అమ్మాయి ఆత్మహత్య చేసుకుంది. కాలేజీలో చదువుకుంటోంది. చదువులో బాగా మెరిట్. ఎంతో అభివృద్ధిలోకి రావలసిన అమ్మాయి. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి కారణం ఆమె ప్రేమించినఅబ్బాయిని పెళ్ళి చేసుకోవడానికి ఆ అబ్బాయి తల్లిదండ్రులు అంగీకరించకపోవడమేనట - మనం ఇరవయ్యొకటవ శతాబ్దంలో అడుగు పెట్టామనీ, మన సమాజం ఎంతో మారిపోయిందనీ, ప్రేమించుకున్న అబ్బాయినీ, అమ్మాయినీ ఈ ప్రపంచంలో ఏ శక్తీ విడదీయలేదని చెబుతూ ఎన్నో సినిమాలొస్తున్నాయి. ఎందరో మేధావులంటున్నారు. పాశ్చాత్య సంస్కృతి మన సమాజాన్ని పూర్తిగా ముంచెత్తుతున్నదనీ, ముందు ముందు మన దేశంలో తల్లిదండ్రులు కుదిర్చిన పెళ్ళిళ్లెవరూ చేసుకోరనీ, అన్నీ ప్రేమ వివాహాలే జరుగుతాయనీ, ఈ ప్రేమ వివాహాలు కూడా ఎక్కువ రోజులుండవనీ, విడాకులు సర్వసాధారణమైపోతాయనీ, కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమైపోతుందని సంప్రదాయ వాదులు గుండెలు బాదుకుంటున్నారు. అయినా ఇలాంటి వార్తలు రోజూ వింటూనే వున్నాం - పిల్లలు ప్రేమించుకోవడం, పెద్దలు అనేక కారణాల వల్ల, ముఖ్యంగా కులం కారణంగానో, హోదా కారణంగానో, డబ్బు కారణంగానో వాళ్ళ పెళ్ళికి ఒప్పుకోకపోవడం, ఆ పిల్లలేమో ఇట్లా ఆత్మహత్యలు చేసుకొని చనిపోవడం - ఏమిటిదంతా? చాలా చిన్న వయస్సులోనే పిల్లలిలా ప్రేమలో పడటమేమిటి? అసలు ప్రేమంటేఏమిటి? ఇదంతా సినిమాల ప్రభావమా? ఇవ్వాళ ఏ సినిమా చూసినా టీనేజర్స్ ప్రేమలో వడిపోవడాన్నే చూపిస్తున్నారు. ఆ సినిమాలు చూసే మన యువతరం ఇలా తయారవుతున్నారంటారా?"

'మీరు చకచకా చాలా ప్రశ్నలు అడిగేశారు. ఇవ్వాళ్ళ యుక్త వయస్సులో అడుగు పెట్టిన యువతీ యువకులకూ పూర్వపు - అంటే పాతికేళ్ళ కిందటి యువతీ యువకులకు మధ్య చాలా వ్యత్యాసాలున్నాయి. పాతికేళ్ళ క్రితం కాలేజీల్లో చదువుకునే యువతీయువకులు ఒకరితో ఒకరు అసలు మాట్లాడుకునే వాళ్ళే కారు-వాళ్ళ మధ్య ఇంటరాక్షన్ చాలా తక్కువగా వుండేది - అందుకని సినిమాల్లో తప్ప నిజ జీవితంలో ప్రేమించుకొని పెళ్ళి చేసుకున్న వాళ్ళ సంఖ్య వేళ్ళ మీద లెక్క పెట్టేంత కంటే ఎక్కువుండేది కాదు. కాని ఇప్పటి పరిస్థితి వేరు. అప్పటికీ ఇప్పటికీ నగరీకరణ అంటే అర్బనైజేషన్ ఎన్నో రెట్లు పెరిగింది. ఆ రోజుల్లో ఆడపిల్లల్ని ఎక్కువగా కాలేజీలకు పంపించేవాళ్ళు కాదు. కానీ ఇప్పుడు బాయ్స్‌తో సమానంగా గర్ల్స్ కూడా అనేక విద్యా సంస్థల్లో చదువుకుంటున్నారు. అలాగే ఇవ్వాళ్ళ టీవీ అనేది ప్రతి మధ్య తరగతి కుటుంబంలోనూ ప్రవేశించింది. దాంతో ఇవ్వాళ ప్రపంచంలో ప్రముఖంగా ప్రచారమవుతున్న ఆధునిక భావజాలమంతా ప్రతి కుటుంబంలో చర్చనీయాంశమవుతున్నది. స్త్రీ పురుషునికంటే ఏ రంగంలో కూడా తక్కువ కాదన్న భావాన్ని ఇవ్వాళ్ళ కొంత గింజుకుంటూనైనా, మెజారిటీ ఆఫ్ ది పీపుల్ అంగీకరిస్తున్నారు. దాంతో ఆడపిల్లల మీద ఇదివరకటిలా అనేక ఆంక్షల్ని విధించడం తగ్గిపోయింది - ఇవ్వాల్టి కాలేజీ గర్ల్స్ ఒకప్పటి కాలేజీ గర్ల్స్‌లా బాయ్స్‌తో ఫ్రీగా మాట్లాడటానికి వెనకాడటం లేదు. ఇవ్వాళ్ళ ఏ కాలేజీలో చూసినా బాయ్స్ అండ్ గర్ల్స్ చాలా స్వేచ్ఛగా అనేక విషయాలను గూర్చి చర్చించడం కనిపిస్తున్నది. ఫ్రీగా తిరగడం కనిపిస్తున్నది. జోక్స్ వేసుకొని నవ్వుకోవడం కనిపిస్తున్నది. ఈ కారణం వల్ల చాలా సులభంగా బాయ్స్ అండ్ గర్ల్స్ మధ్య స్నేహం ఏర్పడుతున్నది. చాలా త్వరలోనే ఈ స్నేహం ప్రేమగా మారుతున్నది."

"అసలు స్నేహానికి, ప్రేమకూ మధ్య ఉండే వ్యత్యాసమేమిటో చెప్పండి"

'యుక్త వయస్సుల్లో వున్న స్త్రీ పురుషుల మధ్య సంబంధం మొదలు స్నేహం తోటే ప్రారంభమవుతుంది. మనసులు కలవడం స్నేహమైతే, మనసులతో పాటు శరీరాలు కూడా కలవాలన్న తపన ప్రారంభం కావడం ప్రేమకు దారితీస్తుంది. శరీరాలతో సంబంధం లేని ప్రేమ ఉండదా అని మీరనవచ్చు - శారీరకంగా కలుసుకోవాలన్న కోరికను అణచివేసుకొని స్నేహంతోటే సరిపెట్టుకునే స్త్రీ పురుషులుండొచ్చు. దాన్ని 'అమలిన శృంగారమ'నీ, 'ప్లేటోనిక్ లవ్' అని అంటుంటారు. కానీ ఇవ్వాళ్ళ మనం చూస్తున్న ప్రేమలో ఇలాంటి ఆదర్శ ప్రేమ - ప్లేటోనిక్ లవ్ అనేది చాలా తక్కువ. యుక్త వయస్సులో ఉన్న ఇద్దరు స్త్రీ, పురుషులు స్నేహం పేరుతో దగ్గరయ్యారంటే ఆ వయస్సులో స్త్రీ, పురుషుల మధ్య చాలా సహజంగా ఉండే లైంగికాకర్షణ కారణంగా వాళ్ళిద్దరికీ శారీరకంగా కూడా దగ్గరైపోవాలనిపిస్తుంది. అలా తప్ప వాళ్ళ ప్రేమ సఫలం కాదనిపిస్తుంది. అప్పుడు ఒకర్ని పొందటానికి మరొకరు ఎంతటి సాహసానికైనా సిద్ధపడ్తారు. అయితే కొన్ని సార్లు వాళ్ళ తల్లిదండ్రులు అనేక సాంఘిక కారణాల వల్ల వాళ్ళ పెళ్ళికి అంగీకరించకపోవచ్చు. 'ఇవ్వాళ్ళ పిల్లల్లో వచ్చినంత వేగంగా మార్పు అనేది పెద్దల్లో రావడం లేదు - తరతరాలుగా మన సమాజంలో పేరుకుపోయిన కులతత్వం, మతతత్వం, ఆర్థిక అసమానతలు పాతతరం వాళ్ళనింకా వదలడం లేదు. మనిషిని మనిషిగా చూడటం కాకుండా వాడేకులం వాడు, ఏ మతం వాడు, ఆర్థికంగా ఏ వర్గానికి చెందిన వాడు అనే చూస్తుంటారు. ఈ కారణం వల్ల తమ పిల్లల్ని వాళ్ళు అంగీకరించరు. వాళ్ళు అంగీకరించనంత మాత్రాన వీళ్ళు ఆత్మహత్యలకు పాల్పడాలనేమీ కాదు - కానీ కొందరు అతి సున్నిత మనస్కులు తల్లిదండ్రులు తమకు అడ్డుగా నిలుస్తున్నారన్న కారణంతో ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. ఆత్మహత్యలకు పాల్పడటం అనేది కేవలం క్షణికావేశం వల్లనే - ఆ సమయంలో వాళ్ళకు "మీ సమస్యకు ఆత్మహత్య పరిష్కారం కాదు - ఆత్మహత్య చేసుకొని మీరేదో గొప్ప త్యాగం చేస్తున్నామనుకుంటే అది చాలా పొరపాటు- నిజమైనప్రేమ విషాదంగానే ముగియాలనేమీ లేదు - కొంచెం ఓపికతో సమస్యను ధైర్యంగా ఎదుర్కొంటే మీరిద్దరూ కలిసి జీవించవచ్చు" అని ఓ మంచి సైకాలజిస్టో లేక ఓ మంచి సంఘసంస్కర్తో, సంఘ సేవకుడో బోధించగల్గితే ఇలాంటి ఆత్మహత్యల్ని ఆపవచ్చు" అన్నాన్నేను.

★

...క్కోండి





...దూ.
...యం
...సారి
...బ్జెక్టు
...ండా
...మైన పాఠ్య సారాంశాన్ని మీ సొంత మాటల్లో ...రి పాఠ్యాంశాన్ని చదివి మీరు మరిచిపోయిన ...కు ఆ పాఠ్యాంశం పూర్తిగా వచ్చేసినట్టే. అదే ...సబ్జెక్టులు కానీ, చాప్టర్లు కానీ కొంచెం కఠినంగా ...లతో కానీ, తల్లిదండ్రులతో కానీ చెప్పించుకొని ... రాయడం ద్వారా ఎక్కువ గుర్తు పెట్టుకోవచ్చు. ...ముందుగా మీరు ఏది కఠినమని భావిస్తున్నారో ...నం చేశాక మొదటి నుండి చదువుతూ వస్తున్న ...క్షల్లో ఎలాగూ వాటిని బాగానే రాసి ఉంటారు ... సమయం కూడా పట్టదు. సబ్జెక్టుల విషయానికి ...షి చేయాల్సి ఉంటుంది. ఇంగ్లీషులో గ్రామర్, ...యడం తప్పనిసరి. ఎక్కువ మార్కులు వీటిపైనే ...భం ఉండదు. మనకు ఎంతగా అర్థమయితే ...ంగ్లీష్ గ్రామర్ వంటివి జీవితంలో ఎప్పటికైనా ...ం చేయకుండా కష్టపడండి. మంచి మార్కులతో ...తో మళ్ళీ కలుద్దాం..

దారి కనుక్కోండి



మాటలకోట-47

1		2	●	3	●	4	●	5	
	●	6		●	7	●	8		●
●	9		●	10				●	11
12		●	13			●	14	15	●
●	16				●	17	●	18	
19		●		●	20		21		●
●	22	23	●	24		●		●	25
26	●	27	28		●	29		●	
30		●		●	31		●	32	
	●	33			●	34			●

అడ్డం

1. కనీసం (3)
3. 'డి'తో జంట (1)
4. 'న'కారంతో ఒక నెల (1)
5. తండ్రి (2)
6. నకలు (2)
8. పదును (2)
9. ద్రవ్యం (2)
10. చెదిరిన పరగణ (4)
11. 'మ్' చేరిస్తే ఇంగ్లీషులో వ్యాయామశాల (1)
12. పసిప్రాణం (2)
13. సముద్రం (3)
14. సుమను పిలవండి (2)
16. సువాసన (4)
18. అటు నుండి వాణి (2)
19. ప్రముఖ చెప్పుల కంపెనీ (2)
20. నేర్పు (4)
22. కలపను కోసే యంత్రం (2)
24. వంక, మిష (2)
27. శరీరంలో ఒక భాగం (3)
29. బందీ (2)
30. దూషణ (2)
31. దాక్కొని (2)
32. ఒక రకం వప్పు. కొంచెం ఖరీదైనదే (2)
33. అడవిలో (3)
34. రాతపూర్వకం (3)

నిలువు

1. దర్పణం (2)
2. కప్పు (3)
5. డాక్టర్ పరీక్షించేది (2)
7. పల్లవితో పాటు ఇది ఉంటేనే పాట (3)
8. తిరిగి ఇచ్చేయడం (3)
9. .....లోనలొటారం' అని ఒక సామెత (5)
10. విషం (3)
13. మోహం (3)
15. చలం హిట్ సినిమాలో రెండో భాగం (3)
17. గొంతు (2)
20. కత్తి (2)
21. ఒక మాస పత్రిక (3)
23. పెద్ద విసనకర్ర (2)
24. సహాయం మరో రూపంలో (2)
25. మిక్కిలి తడి (3)
26. గౌరవం, కీర్తి (3)
28. పూత (3)
29. చెంప (3)
32. వేతనం (2)

గతవారం జవాబులు

అడ్డం : 1. మరక 3. స్కై 4. దరహాసం 6. ప్పుఅ 7. సర్పం 8. పందేరం 10. మర 11. సీ 13. స్నో 14. సీత 16. తోవ 17. సంతకం 19. జూ 20. లవం 22. టపా 24. కారు 25. లోలకం 27. టపాకాయ 30. వై 31. రాశి 32. కాడ 33. బాణంతో 35. బాధ 36. మేను 37. కరి 38. నక్క 39. కలం

నిలువు : 1. మధుపం 2. కప్పురం 4. దర్పం 5 హాకీ 7. సరసీ 9. దేవత 12. ఎవరు 15. తల 17. సంచిలో 18. కంటకం 21. వంకాయ 23. దీపారాధన 26. లవణం 28. కాశి 29. నీడ 32. కానుక 33. బాగా 34. తోక

ఎన్ని రోజులు : రావుగారింట్లో **26** మంది ఉంటారు

వన విహారం - సర్కార్ మాయాజాలం

రుక్మిణి

పచ్చచొక్కాల పార్టీ మంత్రులూ.. ఎమ్మెల్యేలు.... ఎంపీలు మొత్తానికి మొత్తం కట్టగట్టుకుని... చెట్టు పుట్ట పట్టి వనభోజనాలకు పోవడానికి అతి పెద్ద ప్లాను చెంద్రబాబు గారు తయారు చేసినాడని తెలవగానే అది పెద్ద చర్చనీయాంశమే అయింది!

"పచ్చ పార్టీ వాళ్ళ పిక్నిక్కు... పిక్నిక్కంటే వన భోజనాలు... సర్దాగా గడిపేది. ఏ బాదరబందీ లేకుండా చెట్ల వెంబడి పడి తిన్నంత తిని 'మజా' చేసేవి-"

ఎమ్మెల్యేలు... మంత్రులూ పిక్నిక్ గురించి రకరకాల ప్లాన్లు... ఆలోచిస్తుండగా ఒక మంత్రిగారికి అత్యంత కీలకమైన విషయం హఠాత్తుగా తట్టి మిక్కిలి గాభరా పడిన వాడై - మరో మంత్రిని కాస్తంత చాటుగా తీసుకుపోయి గుసగుసగా అడిగాడు.

"అసలు నాకర్థం కాదు... మనం మంత్రులమైన కాడ్నుంచి చేస్తున్న పనేందట? అంతా ఆయనే చూసుకుంటాడు గద! ఏదో శాఖల పేర్లు తెలుసుకుంటిమి - దేనికైనా సి.ఎం.గారి పర్మిషనూ... పర్మిటూనాయె! చేతులూగించడం తప్ప చేసేదేముంది".

"అవునుగదా... ఈ అయ్...టీ. ఓటి! ఫారిన్ టూరు పోయినా అక్కణ్ణుంచే అన్ని శాఖలకూ ఆర్డర్లూ... ఆదేశాలాయె! ఒక దేశం గాని పోయి వచ్చాడా... దాని తీరున మన రాష్ట్రాన్ని చేసి పారేస్తనని చెప్పుడాయె!" మంత్రిగారు గుడగుడ లాడుతూ గునిసాడు. అందరి మొహాల్లోనూ విషాదం... ఆనందం కాని ఆనందం... అందులోనూ టోటల్ ఫ్యామిలీలతోని వనభోజనాలని అంటున్నాడు గదా... ఇందులో ఖచ్చితంగా ఏదో మతలబుంది.!

"యోగా... ప్రాణిక్ హీలింగ్... జుట్టు పీలింగు కూడా అయిపాయె.."

"ఓర్నీ... ఓర్నీ"! ఒక ఎమ్మెల్యే బెదురు చూపులు చూసి బావురుమన్నాడు. అందరూ అతని చుట్టూ గుంపుగా చేరారు.

"కొంపదీసి మన ఫ్యామిలీలను కూచోబెట్టి లెక్కలు.. గదే మన ఆదాయం.. కరువు బియ్యం... వివరాలు అడుగుతాడేమో... వాళ్ళయితే ఉబ్బిపోయి పోటీలు పడి - ఫోటోలు దిగవచ్చని లొడలొడ మన జాతకాలు మొత్తం వాగితే...

"అడికాదెన్... ఇపుడు మనం చేస్తున్నది అందరికీ ఎరుకే... దూపు సరుకని! ఏదో ఆ ప్రపంచ బ్యాంకును పట్టుకుని తలలు తాకట్లు పెట్టయినా మన సి.యం.గారు అప్పుల మీద అప్పులు పీక్కువచ్చి దింపుతండు..

అందరూ మల్లగుల్లాలు పడిపోతున్నారు - ఎవరికీ ఈ 'పిక్నిక్' రహస్యం అంతుబట్టడం లేదు - కొంపదీసి శీర్షాసనాలో.. మండూకాసనాలో వేయమంటే...

"అర్థమైంది.. ఇవాళ పేపర్లో చూశారు గదా... మనం ఎవరం ఇక ముందు బోగస్ బ్యాంకులూ.... రియల్ ఎస్టేట్స్... మనీ... చిట్‌ఫండ్ కంపెనీలూ... స్కీంలు, స్కాముల ప్రారంభోత్సవాలకు పోవడానికి వీల్లేదని ఆర్డరు....

"ఇది మరీ బాగుంది.. ఇటు అసెంబ్లీలో మనం మాట్లాడక.. అటు జనం సభల్లో అడిగిన వాటికి

హామీలిచ్చే అధికారం లేక... చివరికి ఈ ప్రైవేటు ఫంక్షన్లక్కూడా హాజరు గాకుండా పోతే మరింగ మనం చేసే పనేంటో...!" ఈ ముసలి మంత్రిగారు పండ్లు నూరుతూ అన్నాడు.

"తెలిసింది.. తెలిసింది... ఈ పిక్నిక్ పథకం. ఇది 'ఆడమ్‌స్మిత్' వారి ఆలోచన. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు కూడా ఈ పిక్నిక్‌లో పాల్గొంటారని ఇపుడే తెలిసిన భోగట్టా...!" కుర్ర తె.దేశం ఎమ్మెల్యే రొప్పుతూ వచ్చి ఉప్పు అందించాడు.

"సంబడం బాగానే వుంది గానీ.. ఊరికే తిండేనా... వినోదం? ఏ పి.సి.సర్కార్‌నో పిలిస్తే సరి... సిన్మా వాండ్లతో చితికిపోయాం! పర్యాటక మంత్రి పగలబడి నవ్వాడు. "వార్నీ... మన ఏ.పి. సర్కారు సి.ఎం.గారు పి.సి.సర్కారు కన్నా వేయిరెట్లు ఇంద్రజాలం చేస్తాడు తెలుసా? అబ్బో... అబ్బో... ప్రపంచబ్యాంకోడి షరతుల్ని వ్యూహ పత్రాలుగా... బడ్జెటు పత్రాలుగా మార్చి ప్రజల్లోకి విడవడం.... తూతూ సవరణలు... హుష్‌కాకీ... మక్కికి మక్కి వాటినే అమలు చేయబోవడం... అంతా రహస్యం... షరతుల్ని సూచనలుగా అప్పుల్ని - అభివృద్ధిగా చూపడం ఆ పి.సి.సర్కారు చేతనవుతుందా... మన కరంటు మాయాజాలం... కాకి లెక్కలు... ప్రపంచంలో ఎవడికీ చాతకాదు... హుష్‌మని అంకెలు మార్చి... లెక్కలేసి నగర డిప్యూటీ మేయర్ని మెజార్టీ లేకున్నా గెలిపించుకోడం... అబ్బో... అబ్బో... వినోదమంటే బోలెడు వినోదం... అయ్‌టీ... బీటీ...

"అంటే అంతా వినోదమే!" నోరు బార్లా తెరిచాడో మంత్రి. అట్లా ఆ మంత్రిగారు బావురుమని నోరు తెరిచేలోగా కలకలం... ఎక్కడ్నుంచి ఊడిపడ్డారో గుంపులు... గుంపులుగా మహిళా మణులు... గందరగోళం...

"ఏమమ్మా... అందరూ తెలుగింటి ఆడపడుచులే.. డ్వాక్రా మహిళలేనా? ఏంటి కథా... తెలుగు మహిళా సంఘమా.. ఏంటి డిమాండ్లు... !" కళ్ళు నులుముకుంటూ పచ్చొక్కారావుగారు అడిగిన మహిళ చర్రుమని సివంగిలా ఆయనగారి మీదకి లేచింది.

"ఏంటీ.... పొద్దున్నే తగిలించారా? ఎదురుగ్గా మీ స్వంత పెళ్ళాన్నే నన్నే పట్టుకుని డ్వాక్రా మహిళా.. తెలుగు మహిళా సంఘం... ఏంటా పలవరింతలు.. బుర్ర సరిగ్గా పని చేయడం లేదా? ముందు పక్క మీద నుండి కిందకు దిగండి!"

ఆ గద్దింపుకు పచ్చొక్కారావు దిగ్గున మంచం మీద నుండి కిందికి గెంతే సరికి అపర రుద్రకాళిలా భార్యగారు మండిపడుతూ ఎదురుగ్గా నుంచుని వుండడంతో నీరుగారి పోయాడు.

"కల... వుత్తుత్తి కలే! సి.ఎం.గారు పిక్నిక్ అంటేనో... అదే మీ అందర్నీ కలుపుకుని...

"ఏడ్సినట్లుంది... అవతల అన్నమో రామచంద్రా అని జనం అల్లాడుతుంటే వన భోజనాలా... విహారాలూ... రైతులేమో ఒకవైపు అప్పుల మోతకు ఆత్మహత్యలు... మీకు పప్పన్నం కావాలె.. ప్రపంచ బ్యాంకు ఒప్పందాలతో అప్పుల ఊబిలోకి జనాల్ని మొత్తానికి మొత్తం లాగి ఇదే అభివృద్ధి... హవ్వ... నాకేసిగ్గుగా వుంది... పదండి... మీ పిక్నిక్-టెక్నిక్ తేలుద్దాం"!

పచ్చొక్కారావు మిటుకూ మిటుకూ నోరూ చెవులూ అప్పగించి వింటూనే వున్నాడు! ★

దావా

స్కైబాబ



దూరంగా పోలీస్ స్టేషన్... లేళ్ళను జింకల్ని తినేసి ఏం ఎరగనట్లు గంభీరంగా నిల్చుని చూస్తున్నది సింహం లెక్క... అచ్చం మన దేశపు 'జాతీయ చిహ్నం' లెక్క...

* * *

అడుగులు దబదబ వడ్తున్నయ్. కండ్లెంట నీళ్ళు దారగకార్తున్నయ్. ముంతాజ్ బేగం మనసు మనసుల లేదు. గల్లీల్నుంచి మెయిన్ రోడ్ మీదికి రాబోతు కాలికి డాంబర్ రోడ్డు ఎడ్జ్ తాకి బోర్ల వడబోయి సంబాలించుకున్నది. దూరంగ పోలీస్ స్టేషన్... ఆమె గుండెలు మరింత ఊటగ కొట్టుకోబట్టినయ్. భయం జొరబడ్డట్టయి ఆమె ఒళ్ళు వణకబట్టింది. చేతివేళ్ళు బుర్ఖా అంచుల్ని గట్టిగ పట్టుకున్నయ్. ఆ పోలీస్ స్టేషన్లనే తన కొడుకు ఉన్నడనిపించేసరికి ఆమె కళ్ళల్ల మరిన్ని నీళ్ళు ఊరుకుంట చెంపల మీదికి కారిపోతున్నయ్. ఆమెకు తెలియకుంటనె అడుగులు స్టేషన్ దిక్కు పడ్తున్నయ్.

స్టేషన్ గేటుదాంక పోయి లోపల్కి పోవాల్నో లేదో తెల్వక కొద్దిగ ఎన్కముందాడి చిన్నగ లోపల్కి పోయింది. పక్కపక్క నుంచి స్టేషన్ ముందల గార్డు డ్యూటీ చేస్తున్న పోలీస్ వాలా దగ్గర్కి పొయ్యింది.

క్యాహోనా? అన్నడా పోలీస్ వాలా ముంతాజ్‌బేగం దిక్కు చూస్కుంట కొంచెం గట్టిగ. బేటా! అందర్ మేరా బేటాహై. ఉస్కు దేఖ్‌న దిల్ బోల్తాహై జర ఉస్కు బతావ్‌నా బేటే! భోలాగ అడిగింది ముంతాజ్‌బేగం.

ఏం చేసిండు నీ బేటా? ఏం కేస్‌ల ఒచ్చిండు?

నాకు తెల్వదు బేటా. కేస్ లేదు ఏం లేదు. ఉత్త పున్యాన్కి నా కొడ్కును పట్టుకొచ్చిన్రు. పదేను దినాలైపోయ్‌నయ్. బేటా, నా కొడుకు మంచోడయ్య. ఎవల జోలికి పోడు. ఆడే చెడ్డపని చెయ్యడు. అని గునం నాకు తెల్సు బేటా...

బడేసాబ్ లేడు. కల్ ఆవ్, జావ్.

నై బేటా! బడేసాబ్ ఆయ్‌తక్ యాఁ బైఠ్‌తిమ్. నా కొడుకును సూడకుంట ఉండలేకపోతున్నయ్యా. జర ఎట్లన్న చెయ్యి.

అడ కూసో, సాబ్ వచ్చినంక పూఛో అన్నడు పోలీస్‌వాలా కొద్దిగ దయ చూపెట్టుకుంట.

ముంతాజ్ బేగం చిన్నగ మెట్లు ఎక్కి పక్కన ఏసున్న బెంచిమీద కూసున్నది. కండ్లు తుడుసుకొని ముక్కు చీదింది.

సాబ్ అబ్ ఆతే బేటా? అనడిగింది.

నై మాలూమ్ కొంచెం విసుగ్గ అన్నాడు పోలీస్ వాలా

ముంతాజ్ బేగంకు మాటిమాటికి ఏడుపొస్తున్నది, ఇక్కడ్నే... ఈ స్టేషన్లనే... లోపల అర్రలల్లనె తన కొడుకు ఉన్నడనుకునె సరికి ఉబికుబికి కన్నీళ్లొస్తున్నయ్...

రెండ్రోజులు అన్ని నూడకుంటె పానంల పానం ఉండకపొయ్యేది... ఆడు గుడ ఏ ఊరికన్నా పాయెనా ఒకట్రెండు రోజులకన్న ఎక్కువ దినాలుండక పొయ్యేది... అన్ని అన్యాయంగ పట్టుకొచ్చిన్రు. ఎంతజేసినా ఒదిలిపెడ్తలేరు. నాల్గు రోజులు ఆళ్ళ నాయన ఎవలెవలి కాడికో తిర్గి చూసిండు. ఒకలిద్దరు ఛోటామోటా లీడర్లు స్టేషన్ దాంక వచ్చి ఎస్సైని అడిగి చూసిన్రు. 'మాకు తెల్వదా! మీరొచ్చి చెప్పాల్నా?' అన్నడంట ఎస్సై సాబ్. శానా కంత్రోడంట. ఎవ్వల మాట ఇంటలేడంట. ఎమ్మెల్యే దగ్గర్కి గూడ పోయిండు పాషమియ... 'ఆ ఎస్సై రవికాంత్‌రెడ్డి మంచోడు గాదయ్యా. వాడు ఎవలమాట ఇనడు. పొయ్యి కాదనిపించుకొని అనోసరంగ ఉత్తచేతుల్తోని ఎనక్కు రావాలె. మీరే ఎల్లి అడిగున్రి...' అన్నడంట. కమ్యూనిస్టు లీడర్ దగ్గర్కి గూడ పొయ్యిండంట పాషమియ. అంతకు ముందు రోజే ఇంకో పిలగాని కోనం ఆళ్ళు స్టేషన్‌కు పొయ్యొచ్చిన్రంట. అదే చెప్పి, 'ఆ ఎస్సై పిల్లగాల్లకు ఏందేందో సంబంధాలంటగట్టి కేసుని శానా పెద్దగ చేసి కూసున్నడు. ఇప్పుడేం చేస్తట్టు లేదు'... అన్నడంట. ఇగ పాషమియ ఇంట్ల నించి కదుల్తలేడు.

ఆలోచించుకుంట, ఏడ్సుకుంట, కండ్లు తుడ్సుకుంట, ముక్కు చీదుకుంట శానాసేపు కూసుంది ముంతాజ్‌బేగం. మద్యల రెండుసార్లు పోలీస్‌వాలాని అడిగింది, 'ఎస్సైసాబ్ ఇంకా రాలేదేంది బేటా' అని. ఏమో అమ్మా. మరి వస్తడో రాడో అన్నడు పోలీస్ వాలా.

ఆఖరికి పొద్దుగూకుతుండే సరికి ఆశొదులుకొని లేచింది ముంతాజ్ బేగం.

'క్యా కరూఁ బేటా' అన్నది.

'కల్ పొద్దుటి పూట ఆవో అమ్మా...ఎస్సై సాబ్ ఉంటడు' అన్నడు పోలీస్‌వాలా.

భారంగా కదిలింది ముంతాజ్‌బేగం. ఆమెకు అక్కడ్నించి కాళ్ళు కదుల్తలెవ్వు... 'జర మెరె బేటేకు బతాదేవ్‌నా బేటా' అన్నది ఆశగ.

నై అమ్మా! సాబ్ పర్మిషన్ ఇస్తెనె చూడాలె అన్నాడు పోలీస్ వాలా.

ముంతాజ్‌బేగంకు పోబుద్దికాకున్న నాలుగడుగులు పొయ్యి మల్ల ఎన్కకు మల్లి స్టేషన్ దిక్కు చూసింది. ఆ గోడల మద్యల్నె తన కొడుకు ఉన్నడనుకునె సరికి మల్ల ఆమెకు కండ్లు ఉబికి కన్నీళ్లు దారలు కట్టినయ్. ఆపుకోలేక ఇగ బైటికే పెద్దగ ఏడ్వబట్టింది.

'చలో జావ్ అమ్మా జావ్. ఈడ ఏడ్సుకుంట నిలబడొద్దు. చలో జావ్' అన్నాడు లోపల్నించి ఇంకో పోలీస్‌వాలా వొచ్చి.

కదిలింది ముంతాజ్‌బేగం, ఏడ్సుల్నుంచే తిట్టబట్టింది, పోలీసుల్ని కొద్దిసేపు, తమ నిస్సహాయతని కొద్దిసేపు...

* * *

గూట్లోంచి కిందబడ్డ తన పిల్ల కోసం ఒకటే అరుసుకుంట అటు ఇటు చక్కర్లు గొడుతున్నది కాకి.

* * *

రెండోనాడు పదిగంటల కల్లా మల్ల స్టేషన్‌కాడికొచ్చింది ముంతాజ్ బేగం. స్టేషన్ కాడంత ఏందో హడావుడి... దగ్గర్కె రానియ్యలె, బైట డ్యూటీ చేస్తున్న ఇంకో పోలీస్‌వాలా.

శానాసేపు దూరంగనె నిలబడి ఏడ్సుకుంట స్టేషన్ దిక్కు చూడబట్టింది ముంతాజ్‌బేగం... ఆ గోడల మధ్యల్నె తన కొడుకుండు. కాని చూడనిస్తలేరు. కలలుగని... కడుపుల పడ్డంక – కడుపుకు కష్టం రాకుంట మోసి... పానం పోయిరాంగ కని... నోరు కట్టేసుకొని కడుపు కొట్టుకొని పెంచి... పానం కన్న ఎక్కువగ కనిపెట్టుకొని పెంచుకుంటె.. అర్ధరాతిరి దొంగలెక్కొచ్చి, చిన్నప్పట్నించి ఒక్క దెబ్బన్న కొట్టకుంట పెంచిన నా కొడ్కుని లాఠీలతోని కొట్టుకుంట, బూట్లతోని ఎక్కడ బడితె అక్కడ తన్నుకుంట గుంజుకుపోయిన్రు... ఎందుకట్ల జేస్తున్నరంటె ఇంటున్నరా? ఎవరో ఏందో చేసిన్రని బజారు బజారంతా పట్టుకొని పోతె ఎట్ల?..... స్థిరంగ స్టేషన్ దిక్కుపోయింది ముంతాజ్‌బేగం....

బైటి గేట్‌కాణ్నె ఆపేసిండు పోలీస్‌వాలా.

'నై బేటే, నిన్నొస్తె ఇయాల రమ్మన్నరయ్యా. లోపల నా కొడుకుండు. జర చూసి పోతయ్య.

ఒక్కసారి చెప్తే అర్ధం

కాలేదా? ఇవాల పెద్దసార్లు వస్తున్నారు ఎవర్ని చూడనియ్యరు వెళ్ళమ్మా.

ఇంకేందో చెప్పబొయ్యింది ముంతాజ్‌బేగం. పోలీస్‌వాలా గట్టిగ ఎల్లిపొమ్మని చెప్పేసరికి ఎనక్కు మల్లింది. కొద్దిసేపు అంతకుముందు నిలబడ్డకాణ్నే నిలబడి కండ్లు తుడుచుకొని ఇంగ ఫాయ్‌దా లేదని ఇంటిదిక్కు కదిలింది.

'సర్! ఈ బూఅమ్మ చాలా సేపట్నుంచి ఇక్కడ కూసుంది సార్. అహ్మద్ ఈమె కొడుకంట సార్. ఒకసారి చూసి పోతానంటుంది. నాలుగు రోజుల్నుంచి రోజు వస్తుంది సార్' మెట్లు దిగి బయటికి పోతున్న ఎస్సై రవికాంత్ రెడ్డికి చెప్పిండు పోలీస్‌వాలా.

'...రెండ్రోజుల తర్వాత రమ్మను' జీప్ ఎక్కినంక అన్నడు రవికాంత్ రెడ్డి. జీప్ ఎల్లిపొయ్యింది.

ముంతాజ్‌బేగం దిక్కు మల్లిన ఆ పోలీస్‌వాలా గుండె బరువెక్కి పొయ్యింది...

ముంతాజ్‌బేగం ఎగాదిగ చూస్కుంట నిలబడి ఉంది. కండ్లన్ని లోపలికి పీక్కుపొయ్యి, జీవంలేని కనుగుడ్లతోని ఎగాదిగ చూస్తున్నది. ఒంటిమీద వెలిసిపోయిన బుర్ఖా... మొత్తం అరిగి అప్పుడో ఇప్పుడో తెగేటట్లున్న స్లిప్పర్లు, వాటిల్ల యాడికాడికి పగుళ్ళుదేరిన రెండు బక్కపల్చని కాళ్ళు... పొడగాటి ఎముక పీలికల్లాంటి ఏళ్ళున్న చేతుల్ని నలుపుకుంట నిలబడి ఎగాదిగ చూస్తున్నదామె..

* * *

కాకి అరుసుకుంట చక్కర్లు కొడతనే ఉంది.

* * *

'కొద్దిగ ముందు రావద్దా! సారు నువ్వొచ్చే ముందె వచ్చి బైటికి పాయె' అన్నడు పోలీస్‌వాలా.

'నై బేటా! ఇయాల ఎటుబడి అహ్మద్‌ను కలవచ్చన్నావుగద, ఆనికిష్టమని దోసకాయ పప్పు చేసి, కవాబులు ఏంచుకొని టిఫిన్ కట్టుకొని వచ్చేసరికి లేటైంది బేటా' అన్నది గాబరాగ ముంతాజ్‌బేగం.

ముంతాజ్‌బేగం రోజు వచ్చిపోతున్నది. చూసి బాధనిపించింది ఆ పోలీస్‌వాలా జానయ్యకు. ఊకె తిరుగుతున్న ఆమె పరిస్థితి చూల్లేక నిన్నమల్ల రవికాంత్‌రెడ్డిని అడిగిండు. సప్పుడు చెయ్యకుంట ఎల్లిపొయ్యిండు రవికాంత్‌రెడ్డి. ముంతాజ్‌బేగంతోని ఏం చెప్పాల్నో తెల్వక.

'రేపు రా బూఅమ్మా! రేపట్లన్న చూపెడ్తుండొచ్చులే' అన్నాడు. దాంతో ఖుషయిపొయ్యి ఎల్లి ఉండె ముంతాజ్‌బేగం. ఇప్పుడు చూస్తె ఎస్సై సాబ్ వచ్చిపోయినంక వచ్చె. ఏం ఫాయ్‌దా' అని ఆలోచిస్తుండు జానయ్య.

ముంతాజ్‌బేగం మాత్రం ఎంతకూ కదలకపోవడం చూసి 'ఇంకెవరు లేరా బూఅమ్మా నీకు? ఎవరన్న వచ్చి అడగొచ్చుగ? నువ్వొక్కదానివి వొస్తె ఎస్సైసాబ్ పట్టించుకుంట లేడాయె' అన్నాడు జానయ్య.

కండ్లల్ల గిర్రున నీళ్ళు చిమ్మినయ్ ముంతాజ్‌బేగంకు. తలకాయ దించుకొని చేతిలున్న టిఫిన్ దిక్కు చూస్తున్నది. టపటప కన్నీళ్ళు కార్తున్నయ్. మల్ల తలకాయెత్తి.

'మెరె బేటాకు అన్నం పెడ్తున్నరా బేటా? ఆడు ఆకలికి ఆగేటోడు కాదు. టైమయ్యిందంటె పచ్చడితోనన్న రెండు ముద్దలుతినందె ఉండలేడు... అసలు ఆడు ఎట్లున్నడయ్యా...? ఆన్నెందుకు నాకు చూపెడ్తలేరు?' ఏడుపుకు మాటలు గొంతుదాటి రావడం కష్టంగున్నది ముంతాజ్‌బేగంకు.

ఏం చెప్పాల్నో సమజ్ కాలె జానయ్యకు. అతనిగ్గూడ ఆమె ఏడుపును చూస్తె కండ్లల్ల నీల్లు తిర్గినయ్.

'అసలు గడ్‌బడ్‌లైనప్పుడు ఏ ఊరన్న పంపక ఇంట్ల ఎందుకుంచినవమ్మ నీ కొడుకును! అన్నిప్పుడు కొట్టికొట్టి సంపుతున్నరు...'

'క్యావ్!? ఏంది... ఏంది బేటా? అన్ని... నా కొడుకును కొడుతున్నరా...?!'

పరేశానయ్యిండు జానయ్య, చట్న సంబాలించుకొని 'అహఁ... కొడ్తలేరుగని ఒకటే అడుగుతున్నరు' అన్నాడు.

'ఏమడుగుతున్నారయ్యా... ఏమడుగుతున్నరు ఆన్ని'

'అదే, నీకేమన్నా సంబందా.... ... నీకు గొడవల్లోని సంబంధముంటే చెప్పమని....'

'ఆనికి గొడవలతోని సంబందమేందయ్యా!? ముంతాజ్‌బేగం గొంతు పూడుకు పొయ్యింది. ఆడు ఇంట్లనించి బైటికె ఎల్లడయ్యా? ఇక్కడ సదువు ఐపోయినంక హైద్రాబాద్ పోతనంటె పైసల్లేక పంపలె. అట్ల పంపినా బాగుండు... సదువొదిలేసినంక ట్యూషన్లు చెప్పుకుంట ఇంట్లనె ఉంటుండు. ఆళ్ళ అబ్బ అరటిపండ్లమ్ముతడు. ఆయన తెచ్చే పైసలు ఏ మూలకు సాల్తయ్. ఇంకో పిల్ల పెండ్లికుండె...' ఏడ్పు గొంతుతోటే చెప్పుకు పోతున్నది ముంతాజ్‌బేగం.

'రేపు జర జల్దొచ్చి నువ్వే ఎస్సై సాబ్‌ని అడుగు బూఅమ్మా అట్లన్న ఇంటడేమో...' జానయ్య.

'అది కాదు బేటా! మా గల్లీల నా కొడుకుతో పాటు రమేష్ అనే పిల్లగాన్ని గూడ పట్కొచ్చిన్రయ్యా. ఆ పిల్లగాడు పొద్దున నేనొస్తుంటె దూరంగ నన్ను చూసి తప్పుకొని పోతుండు. మరె ఆ పిలగాన్ని వదిలేషినంక నా పిలగాన్ని ఎందుకు వదిలిపెడ్తలేరయ్యా?!?'

అయ్యో! నీ ఒక్కదాని కొడుకేనా అమ్మ. ఇంకో పదిమంది దాంక తుర్కోల్ల పోరగాల్లున్నరు. ఆల్ల గురించి ఎవరడుగుతరమ్మ. పైసలున్నోళ్ళు, పరపతున్నోళ్ళు ఒకలిద్దర్ని ఇడిపించుకు పోయిన్రు. నీలాంటోళ్ళు ఒకలిద్దరు ఇట్ల తిరుగుతునే ఉన్రు. కొంతమంది అసలీడికి వస్తాన్కె భయపడుతున్నరు. ఈ ఎస్సైసాబేమో మంచోడు కాదమ్మ. ఎవలమాట ఇనడు. ఎందుకోగని ఇట్ల లోపల పడ్డోల్లని వదిలిపెడ్తాన్కి అస్సలు పానం దరియదాయనకు... నేను రేపు ఏఎస్సైసాబ్ కన్నా చెప్పి చూస్త రేపు రా బూఅమ్మా...'

* * *

సర్, అహ్మద్ తల్లి అంట సర్, రోజు తిరుగుతుందట. ఒక్కోసారి అహ్మద్‌ను చూసిపోతనంటుంది...' ఏఎస్సై ఎస్సైకి చెప్తుండు.

ఎస్సై వరండాలో ఆగి ముంతాజ్‌బేగం దిక్కు చూసిండు. ముంతాజ్‌బేగం ఎస్సై దిక్కు రెండడుగులేసి.

సాబ్! మేరా బేటా భోలాభాలా హైసాబ్. ఏకీ బేటాహైసాబ్. ఆడు లేకుంటె ఇల్లంత చిన్నబొయ్యింది సాబ్.. ఇంట్ల ఎవరికి అన్నం నీళ్లు సయిస్తలెవ్ సాబ్... ఆని చెల్లె అన్నంగుడ ముట్టలేదు సాబ్... జర అన్ని ఎట్లన్న వదిలిపెట్టురి సాబ్...' అనుకుంట ఏడ్చుకుంట, ఏడ్పును ఆగబట్టుకుని 'అన్ని ఒక్కసారి చూసన్నపోత సాబ్... ఇంట్ల అందర్కి జర భరోసాగుంటది.. జర చూడనీరి సాబ్..

ఏఎస్సై దిక్కుమల్లి ఇంగ్లీష్‌లో 'అతను కదిలె స్థితిలో కూడ లేడు. చూపెడితె విషయం బైటికి తెల్సిపొయ్యి గొడవైతది. ఆమెను కొన్ని రోజులాగి రమ్మను..' అని లోపలికెల్లిపొయ్యిండు ఎస్సై రవికాంత్‌రెడ్డి.

ఎస్సై ఏం చెప్పిండో సమజ్‌గాక ఆత్రంగా ఏఎస్సై దిక్కు చూసింది ముంతాజ్‌బేగం.

ఏఎస్సైయేమో జానయ్య దిక్కు చూసి ఏమన్న నమ్మొయించి పంపమని ఇంగ్లీష్‌లనె చెప్పుకుంట లోపలికెల్లిపోయిండు.

జానయ్య ఆమె దిక్కు చూస్కుంట దగ్గరికొచ్చిండు.

'ఇప్పుడు చూపెట్టడం కుదరదంట బూఅమ్మా. నాలుగు రోజులాగి రమ్మంటుండు....'

'కైకు బేటే! ఎందుకు చూపెట్టరు. నా కొడుకున్ను నాకు చూపెడ్తాన్కి ఇన్ని రోజుల్నుంచి తిప్పుకుంటున్రు. ఆడేం తప్పు చేసిండని ఆన్ని ఇడ్సిపెడ్తలేరు. కమ్‌సెకమ్ చూడనిస్తలేరు. నేనింక ఊకోను. అడిగేటోడు లేడనేగదా మీరిట్ల జేస్తున్నది.....' గట్టిగ మొత్తుకోబట్టింది ముంతాజ్‌బేగం.

ఎస్సై లోపల్నించి ఏందో గద్దించిండు. టకటక ఇద్దరు పోలీస్ వాలాలు బైటికురికొచ్చి 'ఓ అమ్మా! ఇక్కడ సప్పుడు చెయ్యొద్దు. చలో, జావ్ ఇక్కడ్నించి జావ్.. అని పెద్దగ అనబట్టిన్రు.

ఇగ ఏడ్పు తన్నుకొస్తుంటె తిట్టడంగుడ రాని ఆ తల్లి వచ్చీరాని 'బద్దా' ఇయ్య బట్టింది..... నాలుగు దినాలాగి రమ్మని జానయ్య చెప్తున్నా ఇంటలేదు... ఒకపోలీస్‌వాలా వొచ్చి ఆమె ఒక రెక్క పట్టుకొని బైటికి గుంజుకుపోయిండు...

* * *

పోలీస్ స్టేషన్ వరండాల గార్డ్ డ్యూటీలో ఉన్న జానయ్యను గేట్ల నుంచే చూసింది ముంతాజ్‌బేగం. జానయ్యను చూడంగనె పానం లేచొచ్చినట్లయి ఆత్రంగ దగ్గరికొచ్చింది.

'బేటా! ఇయ్యాల్లన్నా నాకు నా కొడుకుని చూపెడ్తరా? అన్ని ఎప్పుడు వదిలిపెడ్తరటయ్యా?? ఎస్సైసాబ్ ఏమన్న చెప్పిండా?!' ఆశగ అడుగుతున్నది.

ఏం చెప్పాల్నా అన్నట్లు పరేశాన్గ చూస్తున్నడు జానయ్యా. కొద్దిసేపు ఏం మాట్లాడలె.

'క్యావ్ బేటా! ఏం మాట్లాడవేంది బేటా?' అన్నది మల్ల ముంతాజ్ బేగం గుబులుగ...

'నేను నిన్న డ్యూటీ దిగి పొయ్యేటప్పుడు అహ్మద్ స్టేషన్‌లనె ఉన్నడు బూఅమ్మా. ఇయాల డ్యూటీ కొచ్చేసరికి లేడు. రాత్రికి రాత్రి ఇక్కడ్నించి ఎక్కడికో మార్చేసిన్రటమ్మా... మరె యాడికి తీస్కెల్లిన్రో నాకు తెల్వదు.... .....' జానయ్య ఇంకా ఏందో చెప్తున్నడు. కాని ముంతాజ్‌బేగంకు ఏం ఇనబడ్తలె.

ఇన్ని రోజులు ఈ గోడల మధ్యల్నె తన కొడుకుందని పానం ఉగ్గబట్టుకుంది. ఈడ్నించి ఇంకెడికో తన కొడ్కును తీస్కెల్లి పొయ్యిన్రనేసరికి ఆమె ఒళ్ళంత చచ్చుబడిపోయినట్లయింది. చక్కరొచ్చినట్లయి ధబ్‌మని కింద కూలబడిపోయింది ముంతాజ్‌బేగం.

* * *

కాకి పిల్లను కుక్కలు ఎటో ఎత్తుకెల్లిపోయినయ్.

★

ఫోన్ నెంబరు చిరునామా

మిరియాల రామకృష్ణ

ఎవరి కథ వారు చెప్పుకుంటే తప్పు లేదనీ, దానివల్ల లోకం బాగుపడుతుందనీ ఈ రచయితగారు నా కథని నా చేత చెప్పిస్తున్నారు.

లేటెస్టు లెక్కల ప్రకారం నూటరెండు కోట్ల డెబ్భయి లక్షల జనాభా వున్న మన దేశంలో నాకూ ఓ పేరూ, ఓ వృత్తీ, ఓ చిరునామా ఉన్నాయి. రాజరాజేశ్వరీ వరప్రసాద్ అని నాకు పెద్ద పేరే వున్నా ఆర్‌ఆర్‌విప్రసాద్ అనే చెప్పుకుంటాను.

మా తాతగారిది కందరాడ. మా నాన్నేమో బ్రతికిందంతా అన్నవరం. నేను ఉంటున్నది కాకినాడ. ఇలా ఊళ్ళు మారిపోయే మా వంశానికి స్థిరత్వం ఎలా ఉంటుంది? చెరువెండిపోతే కొంగ ఎగిరిపోయి మరో చెరువెక్కడుందా అని వెదుక్కుంటూ తపతపా రెక్కలు వాయించుకుంటూ మేఘాల కింద పరుగెడుతుంది. అలాగే ఉంది మా యాత్ర కూడా.

మా తాత పిఠాపురం వెళ్ళి సైకిలు మీద ఇనప బకెట్లూ, చాంతాళ్ళూ, రాగి బిందెలూ తెచ్చి ఊళ్లమ్మట అమ్ముకుంటూ ఉండేవాడు. ఆ రోజుల్లో నూతిలోంచి నీళ్లు తోడుకుని తాగాల్సిందే. నూతి లోంచి నీళ్లు తోడుకుని స్నానాలు చేయాల్సిందే. నీళ్లుపైకి రావాలంటే ఏం కావాలో ఆ సరుకంతా మాతాతకి తెలుసునన్నమాట. రోజులు మారిపోవడం అంటే ఏమిటో మా నాన్నకి బాగా తెలుసు. అందుకే నాన్న అన్నవరం మకాం మార్చేసి అద్దెకో యిల్లు తీసుకుని బజ్జీల కొట్టు పెట్టేడుట.

బాల్చీల వ్యాపారంలోంచి మా వంశం తినుబండారాల వ్యాపారంలోకి మారింది. మారిందంటే ఎదిగిందని నా అంతరంగం.

తినుబండారాల షాపులు పోటాపోటీగా బయలుదేరడంతో నేను నా హయాంలోనే ఆ పనికి స్వస్తి చెప్పి, కాకినాడ వచ్చేశాను.

* * *

నిరక్షరాస్యులు ఎక్కువగా వున్న మన దేశంలో నాలాంటి వాళ్లని ఏ లిస్టులో చేరుస్తారో నాకు తెలియదు. నాకు అక్షరాలంతగా రావుగానీ లెక్కలు మాత్రం బాగా వచ్చు. సినిమాలకెళ్లి డైలాగులు అన్నీ విని అనుకరించి చెప్పగలను. కానీ ఉత్తరం రాయమంటే రాయలేను. మరి నాకు కూడికలూ తీసివేతలూ, గుణకారాలూ, భాగహారాలూ వచ్చును కదా నన్ను మీరు అక్షరాస్యుడంటారా, నిరక్షరాస్యుడంటారా?

ఈ సంగతి తేల్చండి మీరే. మీకే వదిలేస్తున్నాను - బాగా చదువుకున్నామని అంటారు కదా.

అసలు ఇప్పుడు నా వృత్తి ఏమిటో తెలుసా! నేను ఓ కిరాణా కొట్టు యజమానిని. మా తాత రాగిబిందెలమ్మితే మా నాన్న పకోడీలమ్మితే నేను ఎ నుంచి జెడ్‌దాకా అన్ని సరుకులూ అమ్ముతున్నాను. రేపు మా అబ్బాయి ఏం అమ్ముతాడో నాకు ఊహకు అందడం లేదు.

నా గురించి నేను చెప్పుకునే పద్ధతి కూడా నాకంతగా తెలియదని మీరిప్పటికే తెలుసుకుని ఉంటారు. అయినా నా పేరు చెప్పాను. నా వృత్తి చెప్పాను.

ఇంక నేను నా చిరునామా చెప్పుకోవాలి. తాతకి చిరునామా లేదు, నాన్నకి చిరునామా లేదు. నాకు కూడా సరైన చిరునామా లేదు. తాత్కాలికంగా ఉంటుంది నా చిరునామా.

కాకినాడలో ఎక్కడుంటావు అని నిలదీశారా, అసలు ఈ రోజుల్లో చిరునామా ఎందుకండీ ఫోన్ నెంబరు చాలదూ? నా ఫోన్ నెంబర్ 39889977.

ఈ అంకెల్ని ఇలా ఎన్నుకున్నది నేనే. రెండు ఎనిమిదులూ రెండు తొమ్మిదులూ రెండు ఏడులూ అలా డబుల్సు నాకిష్టమన్నమాట. కూడికల కోసం వీటిని గుర్తు పెట్టుకుంటాను. అంకెల సీక్రెట్లు నాకు బాగా తెలుసు.

అంచేత పెట్టుబడి గురించీ లాభం గురించీ శ్రమ ఎక్కువ లేకుండా ధన సంపాదనం గురించీ నాకు తెలిసిపోయింది.

* * *

నాది చిల్లర కొట్టులాగా పైకి కనిపిస్తుంది. కానీ చిన్న జాగాలో అన్ని వస్తువులూ ఎలా శాంపిల్సుగా పెట్టాలో, పెట్టి చూపించవచ్చో నాకు బాగు తెలుసునని ఓ మాష్టారు నిన్ననే నాకు కితాబు పారేశారు.

ఎందుకంటే ఆయన మార్కెట్టులోకి కొత్తగా వచ్చిన 'జెల్ పెన్సు' రకాలు చూపించగలవా అని అడిగారు. టీవీలో మా అబ్బాయి చూడగానే వాటి పేర్లు నాకు చెబుతుంటాడు కనుక ఫోను మీదే ఆర్డరు చేసి ఆ సాయంత్రానికల్లా తెప్పిస్తూ ఉంటాను. అందుకే ఆయనకు పెన్నుల రకాలన్నీ చూపించగలిగాను. బజారంతా తిరిగినా దొరకని వస్తువులు కొన్ని మా కొట్లో విధిగా దొరుకుతాయి.

మా కొట్టుపక్క ఓ డాక్టరుగారు ఫోను చేసి ప్రసాదూ అర్జెంటుగా నాల్గు చీరలు కావాలన్నపుడు మా బీరువాలో దాచిన కున్వర్ అజయ్ చీరలు చూపించాను. ఆమె వెంటనే కొనేశారు. ఎవరో చుట్టాలు వచ్చి వెళ్ళిపోతూంటే ఇలాంటి బహుమానాలు అవసరమవుతాయని నాకు తెలుసు.

అయితే నా కొట్లో ఇవన్నీ కూడా ఉంటాయని ఈ ప్రాంతం వారికందరికీ ఎలా తెలుసునని ఆశ్చర్యపోతారు మీరు.

అది నా వ్యక్తిత్వంలోని కిటుకు. ప్రతినెలా పదిహేనో తేదీ నుంచి మూడు రోజులు నేను నా కొట్టు మూసేస్తాను. ఆ మూడు రోజులూ మూడు వందల మందిని కలుస్తాను. " ఏ వస్తువైనా సరే తెప్పించి మీకు నేను ఇవ్వగలను. నా చిరునామా ఇదీ అదీ ఏదీ అని అడక్కండి. నా ఫోను నెంబరిదిగో. మీరు ఫోను చేసి అడగండి. ఫలానా వస్తువుందా? ధర ఎంత అని. నేను మీకు హామీ యిస్తాను" అని చెప్పుకుంటూ సంచారం చేసి వస్తాను.

ఇప్పటికి నేను మూడు వందల మందినీ ముప్పయిసార్లు అలా నెలకోసారి కలిశాను. అందుకే నేను పాపులర్ అయ్యాను.

ఆర్‌ఆర్‌విప్రసాద్ అంటే ఇప్పుడెవ్వరికీ తెలియదు. ఫోను నెం.39889977 అంటే ఎంతమందికైనా తెలుస్తుంది.

నాకు హోల్‌సేల్ షాపులన్నింటితోనూ ఎవ్వరికీ తెలియని సంబంధాలున్నాయి. రచయితగారు చెప్పి తీరాలంటే ఆయన ముందు అబద్ధమాట్టం చేతకాక చెబుతున్నాను. అయితే నా ఫోను నెంబరు ఎప్పుడు మారిపోతుందో మీరు తెలుసుకోలేరు. ★